**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.13.10.2018.**

# క్రికెట్ బెట్టింగ్‌పై విజయవాడ టాస్క్‌ఫోర్సు పోలీసుల దాడులు

***22 మంది నిందితుల అరెస్ట్, 58-సెల్‌ఫోన్‌లు, 3-ల్యాప్‌ట్యాప్‌లు, ఎల్.ఇ.డి టివి-1, ఐ-20 కారు, బైకులు-3, రూ.13,01,353 నగదు స్వాధీనం***

క్రికెట్ బెట్టింగ్ వలన ఎందరో తమ విలువైన డబ్బు, జీవితాలని నాశనం చేస్కుంటున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలోని పరిసర ప్రాంతాలలో జరుగుతున్న క్రికెట్ బెట్టింగ్‌పై విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు దృష్టిపెట్టి ఈ క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో విజయవాడ పోలీస్ కమీషర్‌గారి ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్సు ఏసిపి శ్రీ రాజీవ్ కుమార్ ఆధ్వర్యంలో వారిసిబ్బందితో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న శిబిరాలపై దాడిచేయడం జరిగింది.

విజయవాడ కేంద్రంగా చేసుకుని రాజమండ్రి, గుంటూరు, భీమవరం తదితర ప్రాంతాలలో క్రికెట్ బెట్టింగా నిర్వహిస్తున్నారని, ది.18.09.2018 నుండి 27.09.2018 వరకు జరుగుతున్నటువంటి ఆసియా కప్పు క్రికెట్ సిరీస్‌లో భారీఎత్తున బెట్టింగ్ నిర్వహిస్తున్నారని టాస్క్‌ఫోర్సు ఏసిపి శ్రీ రాజీవ్ కుమార్ గారికి రాబడిన సమాచారంమేరకు ఈ క్రికెట్ బెట్టింగ్గులపై ప్రత్యేక దృష్టిపెట్టి క్రికెట్‌బెట్టింగ్ నిర్వహిస్తున్నశిబిరంపై ది.27.09.2018న విజయవాడ, ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రైతు బజార్ సమీపంలోని ఒక ఇంటిలో రెండవ అంతస్తులో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై దాడిచేసి 1) బుర్రి సత్యన్నారాయణ, 2) వాసా కొండలరావు, 3) అడపా వెంకట కృష్ణారావు అను ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి ల్యాప్ టాప్‌లు-2, సెల్‌ఫోన్‌లు-19, ఎల్.ఇ.డి టివి-1, ఐ20 కారు-1 మరియు రూ.1,50,000 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది. బుర్రి సత్యన్నారాయణ గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, బెతపూడికి చెందిన వాడు అతను విజయవాడ, ఇబ్రహీంపట్నం రైతుబజారు సమీపంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ఈ క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్నాడు.

పై ముగ్గురు నిందుతులను అదుపులోకి తీసుకోగా వీరు విజయ హజారే ట్రోపిలో బాగంగా తమిళనాడు (వి.ఎస్) అస్సాం క్రికెట్ మ్యాచ్‌కు బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడి అయినది. రాజమండ్రికి చెందిన **సప్పా రవి** అను బుకీ ద్వారా వీరు ముగ్గురు కలసి క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాట్లు వీరి క్రింద చాలా మంది క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నట్లు సమాచారం ఇవ్వడం జరిగింది. అంతట టాస్క్‌ఫోర్సు పోలీసు వారు అదే రోజు వీరి ద్వారా క్రికెట్ బెట్టింగ్‌ను ఆడుతున్న 12 మంది అయిన విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాలకు చెందని 1) దేవిరెడ్డి శ్రీనివాస రావు, 2) మొగిలి రాంబాబు, 3) మంగినేని అకిలేష్ కుమార్, 4) ఆవనపు దుర్గారావు, 5) వాసా శ్రీనివాసరావు, 6) గుంటూరు నాగరాజు, 7) జిల్లి నందగోపాల్, 8) పెనిమిటి శ్రీనివాసరావు, 9) చిట్టా విశ్వనాథ శివాన్స్, 10) బండారి శ్రీనివాస మూర్తి, 11) మైనేని వినయ్ కుమార్, 12) పచ్చిగుళ్ళ మురళీ అను వారిని అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి సెల్‌ఫోన్‌లు-12 మరియు రూ.1,51,353 నగదును స్వాధీన పరచుకోవడం జరిగింది.

వీరందరినీ టాస్క్‌ఫోర్సు పోలీస్ వారు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగా వారు కేసు నమోదు చేయడం జరిగింది. అప్పటి నుండి టాస్క్‌ఫోర్సు పోలీసు వారు మిగతా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో భాగంగా టాస్క్‌ఫోర్సు పోలీసు వారు ది.13.10.2018న ప్రదాన బుకీ అయిన సప్పా రవిచంద్ర మౌళీని అదుపులోకి తీసుకుని అతని వద్దనుండి ల్యాప్ టాప్-1, సెల్‌ఫోన్‌లు-22 మరియు రూ.7 లక్షల నగదును స్వాధీన పరచుకోవడం జరిగింది.

సప్పా రవిచంద్ర మౌళీ ఇచ్చిన సమాచారం మేరకు గుంటూరు, రాజమండ్రి మరియు హైదరాబాద్‌లకు చెందినటువంటి 1) ముధునూరి జోతిర్వేంద వెంకట వర్మ రాజు, 2) మన్యం శ్రీనివాస రావు, 3) గద్దె విశ్వనాథం, 4) పిన్నబోతు దుర్గా ప్రసాద్, 5) దాట్ల వెంకట సత్యసూర్యనారయణ, 6) మంతెన శ్రీనివాస మదన వర్మ అను వారిని అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి సెల్‌ఫోన్‌లు-5 మరియు నగదు రూ.3 లక్షలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**(మిగతాది తరువాత పేజీలో)**

ఈ కేసులో మొత్తంగా 22 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి ***58-సెల్‌ఫోన్‌లు, 3-ల్యాప్‌ట్యాప్‌లు, ఎల్.ఇ.డి టివి-1, ఐ-20 కారు, బైకులు-3, రూ.13,01,353 నగదు స్వాధీనం*** చేసుకోవడం జరిగింది. ఈ కేసును లోతుగా విచారించి క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నిందితులను పట్టుకోవడం జరుగుతుంది.

రాజధాని అమరావతి ప్రాంతముతో ప్రశాంతతకు భంగం కలిగేవిధంగా ఎటు వంటి అసాంఘిక కార్య క్రమాలకు అవకాశం ఇవ్వ కుండా విజయవాడను నేరరహిత నగరంగా తీర్చి దిద్దేందుకు నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ వారి సారధ్యంలో పోలీస్ శాఖ పలు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఈ నేపధ్యంలో ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో క్రికెట్ బెట్టింగ్‌లపై వస్తున్న వార్తలను దృష్టిలో ఉంచుకుని నగరంలో నిఘా పెంచడం జరిగింది. ఎవరైనా వ్యక్తులు క్రికెట్ బెట్టింగ్‌లకు నిర్వహించినా మరియు ఆడినా అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రౌడీ షీట్‌లు తెరవడంతోపాటుగా పి.డి యాక్ట్ ప్రయోగించటము, నగర భహిష్కరణచేయడం కూడా జరుగుతుంది.

క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపైనా, పాల్గొంటున్న వారిపైనా ఇదే విధమైన దాడులు కొనసాగుతాయి. క్రికెట్ బెట్టింగ్ మాత్రమే కాదు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినప్పటికి పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసి కుంటారు.

ఈ మద్యంకాలంలో విజయవాడ టాస్క్ ఫోర్సు సిబ్బంది నకిలీ ఆధార్ కార్డులు, సిగరెట్‌లు, కల్తీ ఆహారం, కాఫీరైట్ లేని పుస్తకాలను, అక్రమ బంగార రవాణాలపై పోలీస్ కమీషనర్ గారి ఆద్వర్యంలో ఉక్కు పాదం మోపండం జరిగింది.

ఈ క్రమంలో క్రికెట్ బెట్టింగ్‌ను పట్టుకోవడంలో కృషిచేసిన టాస్క్‌ఫోర్సు ఏసిపి గారిని మరియు సిబ్బందిని పోలీస్ కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

--xx--